
సీతారాముల పల్లకీ ఊరేగింపులో గ్రేటర్ ఆర్ఎస్ఎస్ నాయకుడు ఆనంద్ మరిపల్లి


హిందీనగర్‌లో.. సతీష్‌కుమార్, రవి శర్మ, శంకర్ పట్వారి, బంత్ అగర్వాల్


ఉప్పుగూడలో..



ప్రసాదాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్, పుప్పల వరకుమార్ గుప్తా

మనసంతా రామ్‌లల్లా..

వైభవంగా బాల రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట

అయోధ్య రామ మందిరం ప్రారంభోత్సవం, బాల రాముడి ప్రాణ ప్రతిష్ట సందర్భంగా సోమవారం రోజంతా పండుగ వాతావరణం కనిపించింది. ఎక్కడ చూసినా వీధులన్నీ కాషాయమయమయ్యాయి. పార్టీలకతీతంగా శ్రీరాముని భక్తులు పలు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. సీతారాముల చిత్ర పటాలతో కూడిన కటౌట్‌లను ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున బాణా సంచా కాల్చారు. అన్న ప్రసాద వితరణ, ర్యాలీలు జరిగాయి. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు జరగకుండా సంబంధిత పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

– అబిడ్స్, చార్మినార్, మెహిదీపట్నం జోన్ల బృందం




వేడుకల్లో రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ సెల్ ప్రధాన కార్యదర్శి పోల్కం శ్రీనివాస్


మోతీ మార్కెట్‌లో జరిగిన వేడుకల్లో పాల్గొన్న మోతీమార్కెట్ యువసేన సభ్యులు



శ్రీరాముడి శోభాయాత్రలో.. గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్

వేడుకల్లో కేఎస్ ఆనంద్‌రావు


చార్మినార్ భాగ్యలక్ష్మి ఆలయం వద్ద..


గుడిమల్కాపూర్ సాయిబాబా ఆలయంలో..


మహేష్‌నగర్ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో..



లంగర్‌హౌస్‌లో..


శివాలయంలో దీపాలు వెలిగిస్తున్న మహిళలు

మీరాలంమండి మహంకాళేశ్వర ఆలయంలో గాజుల అంజయ్య తదితరులు


సంబరాల్లో వాసు గ్రూపు అధినేత బెజ్గామ్ శ్రీనివాస్, బెజ్గామ్ రమేష్, అరవింద్, అభినయ్ బెజ్గామ్ అక్షయ్, బెజ్గామ్ అనిష్


ధూల్‌పేట్‌లో అయోధ్య సంబరాల్లో శ్రీరాముడు పట్టాభిషేకం


వేడుకల్లో వనం సత్యేందర్, హనుమంతరావు, రాజేందర్‌కుమార్, ప్రభా శంకర్


గుల్జార్‌హౌజ్‌లో.. నాగనాథ్ మాశెట్టి తదితరులు


అయోధ్య సంబరాల వేడుకల్లో రాష్ట్ర నాయకుడు మాడిశెట్టి సదానందం గుప్తా


షేక్‌పేట్ జీఎన్ఐటీఎస్ కళాశాలలో..


దబీర్‌పురా కోమటివాడిలో..


కార్వాన్ విశ్వేశ్వరనగర్ రామాలయంలో..


సుల్తాన్‌షాహీలో .. ప్రవీణ్ బాగ్డీ


శ్రీరామ జెండాను ఆవిష్కరిస్తున్న బీజేపీ నేతలు


కోఠి వీహెచ్‌పీ కార్యాలయంలో.. బండారు దత్తాత్రేయ తదితరులు


ప్రసాద వితరణలో కార్పొరేటర్ భాగ్యలక్ష్మి, సంఘం ప్రతినిధులు


ఘాన్సీబజార్‌లో పంకజ్‌కుమార్ అగర్వాల్, మెఘారాణి అగర్వాల్


గుడిమల్కాపూర్‌లో బీజేపీ నాయకులు దేవర శ్రీనివాస్ తదితరులు


కరసేవకులను సన్మానిస్తున్న ఎర్మనీ కైలాష్ గంగపుత్ర, మాజీ కార్పొరేటర్ ఆలే జితేంద్ర


పూజల్లో వకుళాభరణం కృష్ణమోహన్ రావు దంపతులు తదితరులు


పబ్లిక్‌గార్డెన్స్‌లో..


షేక్‌పేట్‌లో సీతారామాంజనేయ ఆలయంలో సత్యనారాయణ


ఆసిఫ్‌నగర్‌లో అన్నదానం


దుర్గానగర్‌లో.. నరహరిచారి, గోపాల్ తదితరులు


గోల్కొండ హనుమాన్ ఆలయంలో...


గోల్కొండ రిసాల బజార్‌లో బీజేపీ నాయకుడు శ్రీకాంత్‌చారి తదితరులు


లాల్‌దర్వాజా అమ్మవారిని దర్శించుకున్న మాజీ మేయర్ తీగల కృష్ణారెడ్డి


ర్యాలీలో బీజేపీ హైదరాబాద్ పార్లమెంట్ కన్వీనర్ ఇంద్రసేనారెడ్డి, ఉదయ్‌కుమార్

ఆలయాలను పరిరక్షించాలి

జియాగూడ: పురాతన ఆలయాలను పరిరక్షించి వాటి అభివృద్ధికి కృషి చేయడానికి సంకల్పించడం హర్షణీయమని విరించి ఆస్పత్రి చైర్‌పర్సన్ మాధవీలత అన్నారు. సోమవారం జియాగూడ 2బీహెచ్‌కేలో నూతనంగా సనాతన హిందూ ఆలయాల పరిరక్షణ సమితి కార్యాలయాన్ని తెలంగాణ రాష్ట్ర చైర్మన్ పి.యాదగిరి ముదిరాజ్, అధ్యక్షుడు యమన్‌సింగ్, కోశాధికారి సీహెచ్. కాశిబుగ్గ బాబన్నల ఆధ్వర్యంలో ఏర్పాటు కాగా ఆమె కార్యాలయానికి హాజరై ప్రారంభించారు. కార్వాన్ బీఆర్ఎస్ ఇన్‌చార్జ్ ఠాకూర్ జీవన్‌సింగ్, సంఘసేవకుడు డీవీఎస్ రాజు, బీఆర్ఎస్ కార్వాన్ యూత్ అధ్యక్షుడు మంగి కిశోర్‌కుమార్, డివిజన్ ప్రధాన కార్యదర్శి సి.బాబు, హేమంత్, పాలేం వెంకటేష్, కె.నర్సింగ్‌రావు పాల్గొన్నారు.

మహిళలు స్వయం ఉపాధితో ఎదగాలి

గోల్కొండ: మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలని ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్ అన్నారు. శుక్రవారం ఆయన గోల్కొండ అఫ్జర్‌ఖాన్ కాలనీలో అబ్దుల్ వాహేద్ ఒవైసీ ఉమెన్ ఎంపవర్‌మెంట్ ట్రైనింగ్ సెంటర్‌ను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. ఈ కేంద్రంలో అందుబాటులో ఉన్న వివిధ రకాల సేవలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్పొరేటర్ నసీరుద్దీన్, వజీఉజ్‌జమా, హారూన్‌ఫరాన్ తదితరులున్నారు.

రాహుల్ గాంధీపై బీజేపీ దాడి అమానుషం

చార్మినార్: రాహుల్ గాంధీ నిర్వహిస్తున్న భారత్ జోడో న్యాయ యాత్ర కుల, మతాలకు అతీతంగా దేశ వ్యాప్తంగా మద్దతు లభిస్తుండడంతో బీజేపీ తట్టుకోలేకపోతోందని..అందుకే రాహుల్ గాంధీపై దాడులకు పాల్పడ్డారని కాంగ్రెస్ పార్టీ నాయకుడు అలీ మస్కతి ఆరోపించారు. అస్సాంలో బీజేపీ కార్యకర్తలు, నాయకులు ఒక్కసారిగా రాహుల్ గాంధీపైకి దూసుకొచ్చి దాడులు చేయడం సరైంది కాదన్నారు. దుండగులను వెంటనే గుర్తించి చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

సైనిక దళాలకు ఎస్‌బీఐ ఉద్యోగులు రూ.34.16 లక్షలు వితరణ



సాక్షి, సిటీబ్యూరో: స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ సర్కిల్ ఉద్యోగులు ఫ్లాగ్‌డే నిధి కోసం సైనిక దళాలకు రూ.34.16 లక్షల విరాళాన్ని అందజేశారు. ఈ మేరకు గవర్నర్ తమిళిసైని కలిసి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బీఐ చీఫ్ జనరల్ మేనేజర్ రాజేశ్‌కుమార్, సైనిక్ వెల్ఫేర్ డైరెక్టర్ కల్నల్ రమేష్ కుమార్, డీజీఎం జితేంద్రకుమార్ శర్మ, లెఫ్టినెంట్ కమాండర్ అతూల్య ఆనంద్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ స్టేట్‌బ్యాంక్ ఉద్యోగులను అభినందించారు.

నియామకం


డాక్టర్ మహ్మద్ తఖియుద్దీన్

సుల్తాన్‌బజార్: ఉస్మానియా వైద్య కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్‌గా డాక్టర్ మహ్మద్ తఖియుద్దీన్ ఖాన్ నియమితులయ్యారు. ఇప్పటివరకు వైద్య కళాశాల ప్రిన్సిపల్‌గా డాక్టర్ శశికళారెడ్డి స్వచ్ఛంద పదవీ విరమణ తీసుకోవడంతో ఆమె స్థానంలో ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్‌గా డాక్టర్ తఖియుద్దీన్ ఖాన్‌ను నియమిస్తూ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) డాక్టర్ త్రివేణి ఈ ఉత్తర్వులు జారీ చేశారు.

బ్రాహ్మణ సంస్థల యాజమాన్యాలకు సత్కారం

నాంపల్లి: ఎన్నో ఏళ్లుగా వివిధ సంస్థలతో ఒప్పందం కుదుర్చుకుని పేద బ్రాహ్మణుడికి ఆర్థిక భారాన్ని తగ్గించడం అద్భుతమని టీటీడీ ప్రధాన అర్చకులు అర్చకం వేణుగోపాల దీక్షితులు పేర్కొన్నారు. బ్రాహ్మణ సంక్షేమ వేదిక ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నందమూరి తారక రామారావు కళా మందిరంలో సోమవారం జరిగిన బ్రాహ్మణ సంస్థల యాజమాన్యాల సన్మాన కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. ఈ పథకాలను బ్రాహ్మణులందరు సద్వినియోగం చేసుకోవాన్నారు. బాల శ్రీనివాసులు మాట్లాడుతూ.. తమ సంస్థకు ఇప్పటికే రెండు తెలుగు రాష్ట్రాలలో దాదాపు 150 సంస్థలు రాయితీలతో ఒప్పంద పత్రాలను అందించారని, వారందరిని గౌరవించుకోవాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. ఐఆర్ఎస్ అధికారి కృష్ణ కౌండిన్య మాట్లాడుతూ... ఇన్ని సంస్థలతో ఒప్పంద పత్రం పొందడం నేను మొదటిసారి చూస్తున్నానని, ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. బిర్లా మందిర్ ప్రధాన అర్చకులు లక్ష్మీ నర్సింహాచార్యులు మాట్లాడుతూ... బ్రాహ్మణ సంక్షేమ వేదిక ఏ కార్యక్రమం నిర్వహించిన అద్భుతంగా నిర్వహిస్తారని కొనియాడారు. తెలుగు రాష్ట్రాలలో ఒప్పంద పత్రాలను అందించిన దాదాపు 65 సంస్థల యాజమాన్యాలకు సన్మానించారు. ఈ కార్యక్రమంలో దైవజ్ఞశర్మ, రాము, రవికుమార్, కిషన్‌రావు, సండెల్ చంద్రశేఖర్, పావని శర్మ, అచ్యుత రామ శర్మ, గొల్లపల్లి ఫణికుమార్, శారద, ఫణిభూషణ్, రాఘవ, నేర్ల మల్లికార్జున శర్మ, రాజేశ్వరరావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం

నాంపల్లి: తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి గడ్డం జ్ఞానేశ్వర్, కొండూరు గంగాధర్‌లు బాధ్యతలు స్వీకరించారు. సోమవారం నాంపల్లి గృహకల్ప భవన సముదాయంలోని నాల్గవ తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం రాష్ట్ర కార్యాలయంలో వీరి బాధ్యతల స్వీకారమహోత్సవం జరిగింది. అయోధ్యలో జరిగిన రామ్‌లల్లా ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవం జరిగిన ముహూర్తంలో శాస్త్రోక్తంగా ఇక్కడ పూజలు జరిగాయి. బాధ్యతలు స్వీకరించిన అధ్యక్ష, కార్యదర్శులకు సంబంధించిన ఉద్యోగుల సమస్యల దస్త్రంపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా గడ్డం జ్ఞానేశ్వర్, కొండూరు గంగాధర్ మాట్లాడుతూ..నాల్గవ తరగతి ఉద్యోగుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేస్తామని తెలిపారు. పీఆర్సీ, డీఏ విడుదల, ఓడీ, కేంద్ర సంఘం రాష్ట్ర కార్యాలయానికి సంబంధించిన స్థలం కేటాయింపు, ఉద్యోగులకు ఇండ్ల స్థలాల మంజూరు, ఏపీ ఉద్యోగులను స్వరాష్ట్రానికి తీసుకురావడం వంటి అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని వివరించారు. ఖాదర్ బిన్ హసన్, దాస్యానాయక్, ధన్‌రాజ్, లక్ష్మణ్, థామస్, ప్రచార కార్యదర్శి జి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఓఎంసీ ప్రిన్సిపాల్‌కు ఆత్మీయ వీడ్కోలు


శశికళారెడ్డిని సన్మానిస్తున్న విద్యార్థులు

సుల్తాన్‌బజార్: స్వచ్ఛంద పదవీ విరమణ తీసుకున్న ఉస్మానియా మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శశికళారెడ్డికి కళాశాల విద్యార్థులు, ఆచార్యలు, ఉద్యోగులు ఘనంగా వీడ్కోలు పలికారు. సోమవారం కోఠి మెడికల్ కళాశాల ఆవరణలో ఆమె పదవీ విరమణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెను గుర్రపు బగ్గిపై ఊరేగించి పూలవర్షం కురిపిస్తూ ఘనంగా వీడ్కోలు పలికారు.